

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యారమ



**నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన మండలి సభ్యుడు, మాజీ తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ ని బుధవారం నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లో ఉన్న రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.విద్యారామ మర్యాదపూరక్వకంగా రవిచంద్రని కలిసి శాలువా కప్పి పూలమొక్కను అందజేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి కార్యా లయంలో బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కం దుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగే శ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రికి ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలోని పలు సమస్యలు తెలిపారు. కందుకూరు పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండటం వలన నార్త్ బైపాస్ ఏర్పాటు చేయాలని కోరారు. కందుకూరు పట్టణానికి నార్త్ బైపాస్ సమస్య దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉందని దీనిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పొడిగింపు, హార్టికల్చర్ కాలేజీ నిర్మాణం గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ప్రతిపాదించారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రికి తెలిపారు. రామతీర్థం జలాలను రూరల్ మండలం ప్రజలకు నీటి సరఫరా చేయడం వంటి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అలాగే రామాయపట్నం పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కృషి చేయాలని ముఖ్యమంత్రి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయనున్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్(బీపీసీఎల్) ను ఏర్పాటు చేయడం వల్ల యువతకు ఉపాధి తో పాటు పారిశ్రామిక ప్రాంతంగా కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడుతుందని కావున బీపీసీఎల్ ఏర్పాటును పరిశీలించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు.

## కాకాణితో ప్రసన్న కుమార్ రెడ్డి భేటీ



**నెల్లూరు రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ వీర చలపతిరావు భేటీ అయి నెల్లూరు జిల్లాలోని పార్టీ స్థితి గతులపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో జిల్లాలో జరుగుతున్న దాడులు ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై ఏ విధంగా పోరాడాలన్న దారిపై చర్చించారు

## డివిజన్లో పర్యటిచంఇన బీవీఆర్



**నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి బుధవారం నగరంలోని 43వ డివిజన్లో అభివృద్ధి పనులలో భాగంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో వేమిరెడ్డి విజయభాస్కర్రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీర్లు, ఓఎస్డీ నాగేశ్వరరావులతో కలిసి పర్యటించారు. ఆ డివిజన్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో విజయభాస్కర్రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ మొయినుద్దిన్, ప్రధాన కార్యదర్శి రబ్బాని, 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కాలేషా, మహ్మద్ జాఫర్ షరీఫ్(జాకిర్) తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చొరవతో సురక్షితంగా చేరిన సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు

**నెల్లూరు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త** సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులను సురక్షితంగా కృష్ణపట్నం పోర్టుకు చేరారని నెల్లూరు జిల్లా కలెక్టరు ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సమ్ముద్రలోకి వెళ్ళిన జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులు మెకనైజడ్ బోట్ లో వేటకు వెళ్లగా, ఇంజను పాడవంతో వాకాడు మండలం దుగరాజపట్నం దగ్గర సముద్రంలో 14 కిమీ దూరములో ఆగిపోయింది. జాలర్ల నుంచి అందిన సమాచారం మేరకు నేవీ, కోస్ట్ గార్డు మరియు మత్స్య శాఖ అధికారులను అప్రమత్తం చేసి మత్స్యకారులను రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చామన్నారు.

## హిజ్రా లీడర్ హాసిని దారుణ హత్య





**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 27, ప్రభాతవార్త** రాయలసీమ హిజ్రా నాయకురాలు హాసిని మంగళవారం రాత్రి హత్యకు గురైన సంఘటన తపా తోపు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హాసిని విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాహ లక్ష్మమ్మ గుడి నందు పూజ కార్యక్రమాల్లో పాల్గొని అక్కడి నుండి తిరిగి తన కారులో నెల్లూరుకి వెళ్తుండగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఆమె కారును వెనుక నుంచి వస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారు అడ్డగించి గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారైనట్లు తదుపరి ఆమెను 108 వాహనంలో నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సీఐ సురేంద్రబాబు, విడవలూరు కొడవలూరు ఎస్సైలు హంతకుల కోసం గాలింపులు చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దురదృష్ట సంఘటన తెలుసుకున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలు హిజ్రాయిలు వందల సంఖ్యలో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. మృత్యురాలు హాసిని పార్లపల్లి గ్రామానికి చెందిన హిజ్రా చిన్న వయసులోనే ఊరు విడిచి వెళ్లిపోయారు. పుట్టుక గ్రామం మర్చిపోకూడదని సంకల్పంతో మహాలక్ష్మమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తోడ్పడ్డారు. దురదృష్ట శాతం కొంతమంది వలన మృత్యు వార్త వినాల్సి వచ్చిందని పార్లపల్లి స్థానిక ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్27 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 3521 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో70.122టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 150, ఎస్ఎఫ్సికి 400, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరద కాలువకు 6000 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.502మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# చంద్రశేఖరపురం వద్ద వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి
## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి వినతి



**నెల్లూరు రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారి 16పై వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా నితిన్ గడ్కరీని ఎంపీ వేమిరెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలను ఆయనతో చర్చించారు. చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపీ కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమీప గ్రామాలైన సంజీవ నగర్, పెయ్యలపాలెం, ఊచగుంటపాలెం, చౌటపాలెం, తడకలూరు, దగదర్తి తదితర గ్రామాల ప్రజలు పలువురు మరణించగా, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని వివరించారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ను మంజూరు చేసి ప్రజల అవస్థలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త** కందు కూరు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉద యం పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులైన రోడ్లు, కాలువలు, తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ముందుగా మండల, పంచాయతీలో గల నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా నూతన రోడ్లు, కాలువలు, స్మశాన వాటికల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులకు, రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని ఎమ్మార్పీ ధరకు మాత్రమే వ్యాపారస్తులు ఎరువులను రైతులకు విక్రయించేలా చూడాలని సూచించారు. గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కృషి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడానికి నారా చంద్రబాబునాయుడు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం రూ.1400 కోట్ల రూపాయలను పంచాయతీకి ఖాతాలకు జమ చేసిందని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గంలో 15 కోట్ల రూపాయల నూతన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని అదే విధంగా కందుకూరు నియోజకవర్గాన్ని గుంతల రహిత రోడ్ల నియోజకవర్గంగా చేసేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. కార్యాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి



## మేయర్ను మర్యాదపూర్వకంగా కలిసిన రెవెన్యూ అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్ 27, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ ను నూతనంగా బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ విభాగంకు సంబంధించిన రెవెన్యూ ఆఫీసర్ హెచ్.ఇనాయతుల్లా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు ఆర్.వంశీ నాథ్ రెడ్డి, టీ.కార్తీక్ రెడ్డి, బి.సందీప్, టి.శరత్ బాబు, ఎస్.శ్రావన్ కుమార్ లు మేయర్ ఛాంబర్ కు వెళ్లి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అధికారులకు మేయర్ అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇందులో ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు రూరల్ ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏర్పాటుచేసిన విందులో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల ఎంపీలకు పవన్ కళ్యాణ్ బుధవారం రాత్రి ఢిల్లీలో ప్రత్యేక డిన్నర్ ఏర్పాటు చేశారు. ఈ విందులో పవన్ కళ్యాణ్ ఆహ్వానం మేరకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తో ఎంపీ ప్రత్యేకంగా మాట్లాడారు.

## రాష్ట్ర పోటీలకు ఎంపికైన జిల్లా ఆర్చరీ జట్లు



**నెల్లూరు, నవంబరు27 ప్రభాతవార్త-విద్య** డిసెంబరు 3నుండి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఆర్చరీ స్త్రీ,పురుషుల జిల్లా జట్ల ఎంపికలను బుధవారంవ నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగనంలో జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష్య,కార్యదర్శులు శ్రీహర్ష , పావురాల వేణులు మాట్లాడుతు ఇండియన్ రౌండ్ పురుషుల విభాగంలో సాత్విక్, వెంకటలోకేష్, కిరణ్తేజ, చక్రిష్కుమార్ యాదవ్, లోహిత కుమార్ యాదవ్, ప్రసన్న కుమార్ లు ఎంపికైయ్యారన్నారు. స్త్రీల విభాగంలో నిఖిల, షణ్ముఖి, నవ్యాంజలి, లక్ష్మీ ప్రశాంతి, దీత్యాచండిక,లాస్యలు ఎంపికైయ్యారన్నారు. రికర్వ్రౌండ్ పురుషుల విభాగంలో సాయి మౌర్య, తరుణీష్,అక్షయ్ మహదేవ్, రాజేష్, మనోజ్, శశిధర్, స్త్రీల విభాగంలో డి.నిష్విలు ఎంపిక కావటం జరిగిందన్నారు. అలాగే కాంపౌండు రౌండులో ఆర్ .ఆదినారాయణ, హేమలతలు ఎంపికైయ్యార్నారు. వీరు రాష్ట్ర పోటీల్లో విజయం సాధించాలని వారు కోరారు.

# మత్స్యకారులు కాపాడిన ఆదాని కృష్ణపట్నం పోర్టు





**ముత్తుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త** వాతావరణ పరిస్థితులు అనుకూలించక సముద్రంలో చేపల వేటకు వెళ్ళిన తొమ్మిది మంది మత్స్యకారులను ఆదాని కృష్ణపట్నం పోర్టు సిబ్బంది బుధవారం రక్షించి వారిని కృష్ణపట్నం పోర్టుకు తీసుకువచ్చారు. మోనపాలెంలో వద్ద ఇంజిన్ గేర్ బాక్స్లో సమస్య కారణంగా వారి పడవ చెడి పోవడంతో సమాచారం తెలుసుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ను సంప్రదించి మత్స్యకారులు రక్షించాలని కోరారు. అలాగే డిజి షిప్పింగ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తక్షణమే రక్షించాల్సిందిగా పోర్ట్ అధికారులను కోరారు. సముద్రంలో వాయుగుండం కారణంగా బలమైన గాలులు ఉన్నప్పటికీ, సుశిక్షితులై ఆదాని మెరైన్ బృందం, అత్యాధునిక టగ్ బోట్ డాల్ 36తో, మత్స్యకారుల పడవతో పాటు మత్స్యకారులను గుర్తించి రక్షించారు. ఓడరేవు పరిమితి వెలుపల కార్యకలాపాలు నిర్వహించేందుకు డిజి షిప్పింగ్ అనుమతి ఇచ్చినప్పుడు, సీన్లో కమాండర్ కెప్టెన్ బిభు సాహూతో పాటు పైలట్ కెప్టెన్ పుష్పేంద్ర, సెక్యూరిటీ హెడ్ మేజర్ వెంకటేష్, భాస్కర్, టగ్ మాస్టర్ బ్రిజేష్ తన సిబ్బందితో కలిసి ఛాలెంజింగ్లో పాల్గొన్న సిబ్బంది అందరికీ భద్రత కల్పించారు. వాతావరణ పరిస్థితులు. చీకటిలో దాదాపు 12 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించి సురక్షితంగా వారిని ఒడ్డుకు చేర్చారు.. రెస్క్యూ ఆపరేషన్ను హెడ్ మెరైన్ కెప్టెన్ రజత్ గార్గ్ సమన్వయం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయం కు అందించడం తోపాటు ఎంహెచ్ఏ, సిఎంఓ, ఏడి, జేడి ఫిషరీస్ డిజి షిప్పింగ్లు దగ్గరుండి పర్యవేక్షించారు. అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ సిఓఓ రాజన్ బాబు రెస్క్యూ ఆపరేషన్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఎకెపిఎల్ వైద్య బృందం మత్స్యకారులను పరీక్షించి మత్స్యకారులు విశ్రాంతి తీసుకోవడానికి వసతులతోపాటు ఆహారం ఏర్పాటు చేశారు 9 మంది మత్స్యకారుల ప్రాణాలను కాపాడినందుకు ఎకెపిఎల్ జిల్లా పరిపాలన, డిజి షిప్పింగ్, ఇతర ప్రభుత్వ సంస్థల నుండి ప్రశంసలు అందుకుంది.

# ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షుడు నటుకుల సురేష్ ఆత్మహత్యాయత్నం

**కావలి, నవంబర్27 ప్రభాతవార్త** కావలి ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షుడు, టిడిపినేత నటుకుల సురేష్ కావలి వన్టౌన్ పోలీసుస్టేషన్వద్ద మాత్రలుమింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్పృహతప్పి పడిపోయిన ఆయనను కావలిపట్టణంలోని మాజీము న్సిపల్ ఛైర్మన్ ప్రముఖ సర్జన్ డాక్టర్ యన్.ప్రభాకర్నాయుడు వైద్యశా లలో చేర్పించారు. అత్యవసరవైద్యం అందించారు. వన్టౌన్ యస్ఐ సుమన్ వేధింపులవల్లే తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు చెబుతున్నారు. ఆర్యవైశ్యసంఘం నేత నటుకుల సురేష్కి ఎవరో డబ్బులు ఇవ్వాల్సి ఉంటే ఈ పంచాయితీ వన్టౌన్ పోలీసు స్టేషన్లో జరుగుతుంది. ఈ విషయమై ఆయన పోలీసుస్టేషన్కు వెళ్లడం వెంటనే స్టేషన్బయట రైల్వేరోడ్డులో మాత్రలు మింగి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడటం జరిగింది. చికిత్స పొందుతున్న వైద్యశాలకు వెళ్లి ఆర్యవైశ్యసంఘం నేతలు పరామర్శించారు. ఈ సంఘటన తీవ్రసంచలనం సృష్టించింది. తీవ్రచర్చనీయాంశానికి దారితీసింది. ఆయన వైద్యం అందుకుని కావలి 30వ వార్డులోని ఆయన నివాసానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి నటుకుల సురేష్ను ఫోన్లో పరామర్శించారు. నేనున్నాను భయపడాల్సిన పనిలేదు, ధైర్యంగా ఉండు అంటూ ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆర్యవైశ్యనేత ఊరటచెందారు. ఈ సంఘటన మంగళవారం జరిగింది.

**ఆర్యవైశ్యనేత నివాసానికి వెళ్లిన వన్టౌన్ సిఐ యండి ఫిరోజ్** కావలి పట్టణ 30వ వార్డులో నివసిస్తున్న ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షుడు న టుకుల సురేష్ నివాసానికి బుధవారం కావలి వన్టౌన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ యండి ఫిరోజ్ వెళ్లారు. బాధిత ఆర్యవైశ్యనేతతో సి.ఐ మాట్లాడా రు. బాధితుడు చెప్పిన విషయాలన్నీ సావధానంగా విన్నారు. రెండురో జులపాటు రెస్ట్తీసుకుని స్టేషన్కు వస్తే నీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు బాధిత ఆర్యవైశ్యనేత నటుకుల సురేష్ తెలిపారు.



## రామతీర్థంలో పొలం పిలుస్తుంది




**విడవలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త :** మండలంలోని వరిణి, రామతీర్థం గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పి వెంకట కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు తుఫాన్ తగ్గిన తరువాత నారుమడులు,వరినాట్లు వేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరిణి సర్పంచ్ ఆర్. మల్లికార్జున్, ఎంపీటీసీ భక్తవసలం, గాదెలదిన్నె విఏఏ లు,పూజిత, రామతీర్థం విఏఏ లు, ఎం.మహేష్,మద్దులూరి వెంకటరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కలుపు నివారణకు తగిన మందులు వాడాలి ఏవో శ్రీలక్ష్మి




**కొడవలూరు(విడవలూరు), నవంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని దామేగుంట, తలమంచి, గుండాలమ్మ పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరిలో కలుపు నివారణకు ఉపయోగించే మందుల సలహాలు మేరకు వాడాలని వివరించారు. వరిలో దుక్కిలో వేసుకోవలసిన ఎరువుల పై తెలియజేశారు. రైతులు తుఫాను హెచ్చరిక నేపథ్యంలో వర్షాలు తర్వాత నాట్లు వేసుకోవాలని తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి మేలైన సాగు యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఖర్చు తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. అధిక నీటిని వెంటనే కాలువల ద్వారా నారుమడి నుంచి వరి పొలాల నుంచి బయటకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో పి. వెంకట్రావు, లిఖిత, ప్రసాదు, విష్ణు ప్రియ, జెవిఓ, వెంకటేశ్వర్లు, విఏఏ వెంకయ్య, జబీన్ఫ్ స్టాఫ్ రాంప్రసాద్, అనూష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మంజూరు చేసిన పనులకు ఆటంకం



**విడవలూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల ముదివర్తి పంచాయతీలో సమస్యలను గ్రామ సర్పంచ్ పట్టించుకోవడంలేదని ఉప సర్పంచ్ శరత్ చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిజనవాడ ప్రైమరీ స్కూల్, శివాలయం వద్ద నీరు నిల్వ ఉండడంతో పిల్లలు, భక్తులు గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ఒకటి నుండి మూడవ వార్డు వరకు త్రాగునీటిలో మురికి నీరు చేరి కలుషితంగా సరఫరా అవ్వడం ఆ నీరు తాగిన వాళ్ల చర్మవ్యాధులు, విష జ్వరాలు బారిన పడుతున్నారు. బీసీ కాలనీలో 11 కెవి విద్యుత్ తీగలు పలుమార్లు తెగి ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే అది కూడా గాలికి వదిలేశారు. అలాగే గాంధీ నగర్ లో త్రాగునీటి సమస్య ఉండగా నూతన బోరు ఏర్పాటు చేయమని తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే మంజూరు చేసిన పనులకు కూడా పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా కాలయప్తం చేస్తున్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా గోశాలకు కూడా తీర్మానం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర సహాయకులతో సమీక్షా సమావేశం



**వింజమూరు,నవంబర్27ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాది హామీ క్షేత్ర సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ కె.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉపాదిహామీ పథకం ద్వారా 100రోజులు పూర్తిచేసుకున్న కుటుంబాల్లో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ , ఆపై చదువుకున్న వారి వివరాలను సేకరించి 'ఉన్నతి' యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వారికి అర్హతను బట్టి వారికి ప్రభుత్వ శిక్షణనిచ్చి సర్టిఫికేట్లు అందించి ఉపాది కల్పనకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. మండలంలో ఉపాదిహామీ పనులకు లక్ష్యం మేరకు కూలీల సంఖ్య పెంచాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఉద్యోగులు, చనిపోయినవారు, గ్రామాల్లో దీర్ఘకాలంగా లేనివారిని గుర్తించి వారి పేర్లు జాబితా నుండి తొలగించాలన్నారు. ప్రత్యేకంగా పల్లెపండుగ కార్యక్రమంలో మంజూరైన 18 మినీ గోకులాలను డిసెంబర్ 15వ తేదీ లోపు లబ్ధిదారులు పూర్తిచేసేలా క్షేత్ర సహాయకులు ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవనశాఖ ద్వారా ఇప్పటికే గుంటలు తీస్తున్నవారికి మొక్కలు ఇచ్చి ఫార్మింగ్ చేయాలన్నారు. ఉపాదికూలీలు పని అడిగిన వెంటనే పనిచూపించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓ సుభాన్ , ఇసి రామ్మోహన్, టిఎలు సునీల్, కె.రామ్మోహన్ రెడ్డి , క్లస్టర్ టిఏ చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**కందుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** పట్టణంలోని ఐసీడీ ఎస్ కార్యాలయం నందు బుధవారం లోక్ అధాలత్ కోర్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం ఫోక్సో చట్టం కింద నేరమని అన్నారు. 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు వివాహం చేస్తే శారీరక పరిపక్వత ఉండదని తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన తర్వాతే ఆడ పిల్లలకు వివాహాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ హరికోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది బి.వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది సులోచన, సీడీపీఓ శారద, సూపర్‌వైజర్ ప్రభావతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వృత్తి విద్యలో రాణిస్తే బంగారు భవిష్యత్తు




**కందుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** వృత్తి విద్య శిక్షణలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ టీవీ నరసింహం విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించారు. బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో విద్యార్థులకు విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని వృత్తి విద్యా ఉపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి నిర్వహించారు. విద్యుత్ ఏఈ టీవీ నరసింహం మాట్లాడుతూ విద్యుత్ సరఫరా అయ్యే పరికరాలతో పాటు వివిధ రకాల పరికరాల గురించి వివరించారు. విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ ఎలా సరఫరా అవుతుందని ఎలా వినియోగించుకోవాలనే విషయాలపై, నేడు అన్ని రంగాల్లో విద్యుత్ చాలా అవసరమని విద్యుత్‌ను చాలా పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. విద్యతో పాటు వృత్తి విద్యతో కూడా రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎం.రమణయ్య విద్యార్థులకు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా వృత్తి విద్య ట్రైనర్ ప్రతాప్‌రెడ్డి, ఏసుదాసు, స్విఫ్ట్ ఆపరేటర్స్ సుబ్బారావు, మహేష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే వర్ధంతి



**కందుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు గురువారం కందుకూరులోని పార్టీ కార్యాలయంలో సామాజిక ఉద్యమ ప్రదాత, మహాత్మాజ్యోతిరావుపూలే 134వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రతినిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ ఉద్యమ నేతలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## ఉదయగిరి పీహెచ్‌సీలో పనిచేయని ఎక్స్‌రేప్లాంట్



**ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఎక్స్‌రేప్లాంటు మరమ్మత్తులకు గురై రోగులకు ఇబ్బందికరంగా మారింది. గత నెల రోజులుగా ప్లాంట్ పనిచేయకపోవడంతో వైద్యశాలకు ఎక్స్‌రే కోసం వచ్చే రోగులు బయట ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వస్తుందని పలువురు వాపోయారు. అక్కడి వైద్యులు ఎక్స్‌కే బయటకు పోయి తీసుకురమ్మని పురమాయించడంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి రోగులు అవస్థలు పడుతున్నారు.

## 30వ తేదీన ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పెన్షన్ల పంపిణీ



**ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఈనెల 30వ తేదీ శనివారం నాడే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేయనున్నట్లు ఉదయగిరి ఎంపీడీఓ అప్పాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రోజు ముందుగానే పెన్షన్ పంపిణీకి సిద్ధమయ్యారన్నారు. ఉదయగిరి మండలంలో మొత్తం 4839 పెన్షన్లకు గాను 2 కోట్ల 12 లక్షల 32 వేల 500 రూపాయల నగదు రూపంలో లబ్దిదారులకు అందజేయనున్నామన్నారు.

## భీమవరం జడ్పీహెచ్‌ఎస్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని భీమవరం జడ్పీహెచ్‌ఎస్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ, రాజ్యాంగ పీఠికను విద్యార్థులచే చెప్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఏ విధంగా ఏర్పడింది, భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను ప్రత్యేకలను రాజ్యాంగ రచనా సంఘం చైర్మన్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకు చేసిన కృషిని కొనియాడారు. ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్ మాట్లాడుతూ భారతదేశం యొక్క విభిన్న సంస్కృతులకు విభిన్న భాషలు విభిన్న జాతులు, విస్తృతమైన భిన్నమైన సామాజిక అంశాలను ఆధారంగా చేసుకుని ఒక ప్రత్యేకమైన ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులుశ్రీధర్, ప్రసాద్, మస్తాన్ వలి, హేమలత, సుబ్బారావు, సిబ్బంది బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.

## బస్టాండు సెంటర్‌లో తాగితూలుతున్న మందుబాబులు



**వలేటివారిపాలెం నవంబరు 27, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం బస్టాండులో మందుబాబుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది.బస్టాండు సెంటర్‌లో తాగితూలుతున్నారు.తాగిన మైకంలో బస్సులు ఆగే ప్రాంతంలో అస్యంగా ప్రవర్తిస్తున్నారు.బస్సుల కోసం నిలుచున్న మహిళలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నారు.దీంతో ప్రయాణికులైన మహిళా ఉద్యోగినిలు ఆవేదన చెందుతున్నారు.బుధవారం ఓ మందుబాబు ఇంకో అడుగు ముందుకేసి టిఫన్ హోటళ్లలోకి వెళ్లి నిర్వహకులుతో అసభ్యంగా వ్యవహరించారు.అక్కడ నుంచి వెళ్లి మరో షాపు దగ్గర మత్తుఎక్కి పడిపోయాడు. దీంతో పలువురు మహిళలు భయందోళనలు వ్యక్తంచేస్తున్నారు.ఎవరికి చెప్పాలో అర్ధంకావడంలేదని పలువురు మహిళలు అవేదన వ్యక్తంచేసు_్తన్నారు.

## తెగుళ్ళపై అవగాహన కలిగి ఉండాలి




**గుడ్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండలంలోని దారకనిపాడు, బసిరెడ్డిపాలెం గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రవికుమార్ రైతుల ఫైర్లను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ సంప్రదాయ ఎరువులను మనం 1858 నుండి వాడుతున్నామన్నారు. యూరియా రెండు రూపాల్లో వాడుతున్నట్లు చెప్పారు. అదే విధంగా పంటల్లో వచ్చే తెగుళ్ళ గురించి వివరించి వాటి నివారణ చర్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, నాయకులు, వ్యవసాయ సహాయకులు హరికృష్ణ, అనిల్, రైతులు పాల్గొన్నారు.

## విలేకరి రవి గుండెపోటుతో మృతి
## పలువురి జర్నలిస్టుల సంతాపం



**వలేటివారిపాలెం నవంబరు 27, ప్రభాతవార్త :** వలేటివారిపాలెం నివాసి సీనియర్ విలేకరి చీపినాపి రవికుమార్ (49) బుధవారం ఆయన స్వగృహంలో గుండె పోటుతో మృతిచెందారు. దీంతో ఆయన బందుమిత్రలు శోకసముద్రంలో మునిగిపోయారు. పత్రికా విలేకరిగా విశాలాంధ్ర, ప్రజాశక్తి, హైదరాబాద్ మిర్రర్ పత్రికల్లో ఆయన రిపోర్టర్‌గా పనిచేశారు. తాజాగా నేటి దినపత్రిక సూర్య వలేటివారి పాలెం రిపోర్టర్‌గా పనిచేస్తూ ఆయన బుధ వారం తెల్లవారు ఝామున 3గం॥లకు మృతిచెం దారు. ఈ సమాచారం తెలుసు కున్నా ఏపీయూడ బ్ల్యుజె రాష్ట్రఉపాధ్యక్షుడు పి. బాలకోటయ్య ,సీనియర్ రిపోర్టర్ కె.రమణయ్య, సీనియర్ అడ్వకేట్స్ కండ్ల గుంట సూర్య ఆంజనేయు లు, ప్రగడ శ్రీనివాసులు, కందుకూరు జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు బూసి సురేష్ గౌడపేరు రాము,యర్రంశెట్టి ఆనంద్‌మోహన్,ద్రోణాదుల చైతన్య, బొజ్జా చంద్రమోహన్, మర్రి అంజయ్య తదితరులు మృతునికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు.అదేవిధంగా మరియు స్కందపురి జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు కంచర్ల మల్లికార్జున, ఉప్పుటూరి మాధవరావు,గుర్రం ఆదినారాయణ,షేక్ హుస్సేన్, కాకుమాని మాధవరావు,సుదర్శి నాగేశ్వరరావు, బొమ్మల దర్మయ్య,రమణయ్య,బోయళ్ల మురళి,కంచర్ల మాల్యాద్రి, దాసరి శివనాగేశ్వరరావు,బొల్లిగర్ల మనోహర్, మద్దసాని గణేష్, పసుపులేటిశ్రీనివాస్,నాయుడు మాల్యాద్రి తదితర మృతుడు రవి కుటుంబ సభ్యులకు ఓ ప్రకటనలో తమ తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ రవి అకాలమరణం తమకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింద న్నారు.పత్రికారంగం ద్వారా ఆయన సమాజానికి అందించిన సేవలును గుర్తుచేశారు.రవికి బార్య, కూతురు మంజుబార్గవి ఉన్నారు.

# ఈ గుంతలకు మరమ్మతులు చేయరా..?

## అవస్థలు పడుతున్న వాహనచోదకులు

**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా గుంతలు లేకుండా వాటికి మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇస్తున్నా కిందిస్థాయిలో మాత్రం ఆశించిన మేర స్పందన ఉండడంలేదు. ఫలితంగా గుంతలమయమైన రోడ్లలో రాత్రి వేళల్లో అవస్థలు పడుతూ ప్రమాదాల బారిన పడుతూ ద్విచక్ర వాహనచోదకులు, ఆటోలు ప్రయాణిస్తున్నాయి. ఈ దుస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. నియోజకవర్గానికి మండల కేంద్రమైన కోవూరు మండలం ఇనమడుగు వెళ్లే రహదారిలో చోటు చేసుకుంది. గత ఐదేళ్లుగా ఈ రహదారికి సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయించిన దాఖలాలు లేకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గుంతలు మరింత పెద్దవిగా మారిపోయిన ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. యుద్ధప్రాతిపదికన రహదారిలో పడిన గుంతలను పూడ్చాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినా ఆర్‌అండ్‌బీ అధికారుల్లో మాత్రం ఇసుమంతైనా స్పందన లేదు. మంగళవారం రాత్రి ఇనమడుగు వైపు ప్రయాణిస్తున్న ఓ దంపతులు రాత్రి వేళల్లో గుంత కనబడక అందులో పడి తేలికపాటి గాయాలతో బయట పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ స్పందించిన ఈ మరమ్మతులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.





## సియోను ప్రార్ధనామందిరంలో పాస్టర్ల సమావేశము



**కావలిరూరల్, నవంబర్27 ప్రభాతవార్త :** కావలి కచ్చేరి మిట్టలోని సియోను ప్రార్ధ నామం దిరనందు నెల్లూరుజిల్లా పాస్టర్ల సమావేశము జరిగింది. ఈ సమావే శము సంఘపెద్దలు ఎర్మియా ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశములో దైవసేవకులు, విశ్వాసులకూడిక, క్యాలెండర్, ల్యామినేషన్స్, డిస్ట్రిబ్యూషన్, వాచ్‌నైట్‌సర్వీస్ పరిచర్య గురించి దేవునినామముగా జరిగినది. ఈ కార్యక్రమంలో కావలి సియోను మరియు అనుబంధసంఘాల దైవసేవకులు, బాధ్యతగల సహోదరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ప్రణీత్



**ఆత్మకూరు, నవంబర్27ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎస్‌వి ప్రజా వైద్యశాల ఎండి డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ అనారోగ్య బాధితునికి బుధవారం 10వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఆత్మకూరు మున్సిపాల్టీలోని 16వ వార్డుకు చెందిన షాన్‌వాజ్ ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నాడని తెలుసుకొని ఆయన బాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించి తమ వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్‌ట ద్వారా షాన్‌వాజ్‌కు ఆక్సిజన్ అందించే పరికరాన్ని రెండు నెలలకు సరిపడా మందులను, 10వేల రూపాయలను అందించారు. భవిష్యత్తులో ఏదయినా అవసరమయితే తమ ట్రస్ట్ ద్వారా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ , స్థానిక యువత రహీమ్, మునాన, వసీమ్ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన దొడ్ల మల్లిఖార్జున



**ఇందుకూరుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిఎడ్డిని ఆదర్శంగా తీసుకుని స్థాపించిన అమ్మ చారిటబుల్ ట్రస్టు తరుపున బుధవారం టీడీపీ యూత్ అధ్యక్షులు దొడ్ల మల్లిఖార్జున స్థానిక గ్రామంలో మరణించిన గంగపట్నం చిలకమ్మ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.10వేలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ట్రస్టు మీద ఇంకా మరెన్నో గొప్ప కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి రమణయ్య, పరందామయ్య, ఈరి ప్రవీణ్, సూరి, సుధీర్ పాల్గొన్నారు.

## మొగిలిచర్ల, ముత్యాలపాడులో పొలం పిలుస్తోంది

**లింగసముద్రం, నవంబర్ 27, ప్రభాతవార్త :**



మండలంలోని మొగిలిచర్ల, ముత్యాలపాడు రైతు సేవ కేంద్రంలో పొలం పొలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకురాలు అనసూయ మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందువలన అధిక వర్షాలకు వివిధ పంటలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేశారు. ప్రస్తుతం మినుము పంట రైతులు సాగు చేసినందువలన వర్షపు నీరు నిల్వ కుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలని, అధిక వర్షాలకు మినుము దాతు లోపం వచ్చే అవకాశం ఉంది, నివారణకు అన్ని భేటీ 5.0 గ్రాములు నిమ్మ ఉప్పు 0.5 గ్రాములు, యూరియా 20 గ్రాములు లీటరు నీటికి వారం రోజులు రెండు సార్లు పిచికారి చేయాలని తెలియజేశారు. వ్యవసాయాధికారి టి.అబ్రహం లింకన్ పంట భీమా పథకాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ రవణమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు టి.దీప ప్రేమ్‌బాబు, వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ అనిల్ పాల్గొన్నారు.

## సైబర్ మోసంపై పోలీసులను ఆశ్రయించిన యువకుడు



**ఉదయగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణం శ్రీనగర్ కాలనీ చెందిన పూసలాపురం మల్లిఖార్జున బుధవారం ఉదయగిరి పోలీసులను ఆశ్రయించారు. స్మాల్ క్రిడిట్‌లోన్ యాప్ ద్వారా మల్లిఖార్జున రూ.2500 రూపాయలు రుణం పొంది తిరిగి వడ్డీ తోటి సకాలంలో రూ.3500 చెల్లించారు. స్మాల్ క్రెడిట్‌లోన్ యాప్ వారు రుణం మొత్తం చెల్లించినట్లు మేసేజ్ ద్వారా సమాచారం అందించారన్నారు. అయినప్పటికి ఆ యాప్‌కు సంబంధం లేని వ్యక్తి ఫోన్ ద్వారా రుణం చెల్లించాలని వేధిస్తున్నారన్నారు.

## మహిళా సాధికారత,బాలల అభివృద్ధి పై అవగాహన కార్యక్రమం




**బిట్రగుంట,నవంబర్ 27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మహిళా సాధికారత మరియు బాలల అభివృద్ధి పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.స్త్రీ మరియు శివు సంక్షేమ సాధికారత శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్,బి.హేన సుజన్ సూచనలు మేరకు ఈ కార్యక్రమాన్ని జరిగింది.ఈ కార్యక్రమంలో,బేటి బచావో బేటి పడావో,బాల్య వివాహాలు అరికట్టడం,బ్యాడ్ టచ్ గుడ్ టచ్ రక్తహీనత మరియు మెన్స్ట్రువల్ హైజెన్,లాభాలు,సూచనలు గురించి తెలియపరిచారు.సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించారు,మహిళలకు మరియు పిల్లలకు అందుబాటులో చైల్డ్ అండ్ ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి,1098,181,112 ఉన్న చట్టపరమైన రక్షణలో మరి సహాయ వ్యవస్థల పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐదవ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,ఎన్.పద్మావతి,ఫ్యాకల్టీ స్టాఫ్ సిహెచ్.నిర్మల,కె.సునీత,డి.అనపమా,సఖి వన్ స్టాప్ సెంటర్ కు సంబంధించిన లీగల్.ఎన్.ప్రశాంతి,సోషల్ కౌన్సిలర్,టి.కమల.కేస్ వర్కర్,జి.సాధన,ఐసీడీస్,సీడీపీఓ కె.సౌజన్య సూపర్వైజర్ కె.కోటేశ్వరమ్మ అంగన్వాడీ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిఎల్‌పిఒ విచారణ



**వింజమూరు,నవంబర్27ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి సర్పంచ్ కార్యదర్శిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం డిఎల్‌పిఒ రాధామాధవి, ఇఒఆర్‌డి గోపి శ్రీనివాసులు పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈసందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ సర్పంచ్ 5అంశాల గురించి కార్యదర్శిపై స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. ఆమేరకు విచారణ నిర్వహించామన్నారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ముప్పవరపు విజయలక్ష్మి, కార్యదర్శి ప్రసన్నకుమారి, డిఎల్‌పిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అరవపాళెంలో సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం



**సంగం నవంబర్ 27 ప్రభాతవార్త :** సంగం మండలం జెండాదిబ్బ మజారా అరవపాళెం గ్రామంలో తెలుగుదేశం నాయకులు అత్తిపాటి రామచంద్రయ్య సిమెంట్‌రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో అరవపాళెం లో సిమెంట్ రోడ్డుకి ఎన్‌ఆర్‌జిఎస్ కింద 5 లక్షలు మంజూరు కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సిమెంట్‌రోడ్డు నిర్మాణం జరిగితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మంత్రికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అలాగే మండలస్థాయి నాయకులకు,గ్రామస్థాయి నాయకులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కేకే చౌదరిని కలిసిన పోలంరెడ్డి



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కేకే చౌదరిని బుధవారం ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను బొకే, శాలువాతో సత్కరించారు.

## స్క్రీనింగ్ టెస్ట్ పారదర్శకంగా నిర్వహించాలి



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు జరుగుతున్న స్క్రీనింగ్ టెస్ట్‌ను బుధవారం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు కోవూరు మండలంలోని ఈ పాఠశాలతో పాటు పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులందరికీ ఈ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి ఆధార్ కార్డులో విద్యార్థికి సంబంధించిన పూర్తి వివరాలతో పాటు బరువు, ఎత్తు , బ్లడ్ గ్రూపు, ఆ విద్యార్థికి ఏమైనా వ్యాధులు ఉన్నాయా అనే విషయాలతో పాటు బీసీ పరీక్షలు కూడా తప్పక నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. అనంతరం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, గీతామాధురి, పీఈటీ వెంకటసుబ్బమ్మ, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఉన్నారు.

## బాలికలు విద్యనభ్యసించి ఉన్నతశిఖరాలు అధిరోహించాలి



**కావలి, నవంబర్27 ప్రభాతవార్త :** బాలికలు క్రమశిక్షణతో బాగాచదువుకుని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని వక్తలు పిలుపునిచ్చారు. హైకోర్టు ఆదేశాలమేరకు కావలి సీనియర్ సివిల్‌జడ్జి ఎం.శోభ సూచనలమేరకు బుధవారం కావలి ప్రజాపరిషత్ బాలికల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో లీగల్‌ఎయిడ్ మెంబర్ న్యాయవాది యిసకల సాయిప్రసాద్, లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ యన్.రామమోహన్‌రావులు పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు, వాటిపరిణామాలు, విద్యాహక్కుచట్టం, నిరక్షరాస్యత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యసంఘం నేత నటుకుల సురేష్‌కు మద్దతిచ్చిన జనసైనికులు



**కావలి, నవంబర్27 ప్రభాతవార్త :** కావలి ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షులు నటుకుల వెంకట సురేష్ పోలీసు స్టేషన్‌వద్ద ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడన్న విషయం తెలుసుకుని బుధవారం ఆయన నివాసానికి జనసైనికులు వెళ్లి పరామర్శించి మద్దతిచ్చారు. జనసేనపార్టీ అధికార ప్రతినిధి రుషికేష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, ఐటి కోఆర్డినేటర్ పసుపులేటి బాలు, 35వవార్డు ఇన్‌చార్జి పవన్‌లు పాల్గొని మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, తమ నాయకుడు పవన్‌కళ్యాణ్ జనవాహిని కార్యక్రమంలో మీ అర్జీని పెట్టి నీకు న్యాయం జరిగేలా చేస్తామని, అండగా ఉంటామని, భయపడాల్సినపనిలేదని జనసైనికులు ఆయనకు భరోసా ఇచ్చారు. బాధితుడు జరిగిన విషయాలన్నీ జనసైనికులకు తెలిపారు.

## క్రేన్స్ వర్సిటీతో ఆర్ ఎస్ ఆర్ ఒప్పందం



**బిట్రగుంట,నవంబర్ 27,ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ కు సంబంధించి కీలక ఒప్పందం జరిగింది.ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మరియు సాఫ్ట్ వేర్ ట్రైనింగ్ సంస్థ అయిన క్రేన్స్ వర్సిటీ వారిచే విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ రంగంలో విఎల్‌ఎస్‌ఐ,ఎంబిడెట్ సిస్టమ్స్ మరియు ఐఓటి నందు అత్యాధునిక శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు అవగాహన ఒప్పందంతో క్రేన్స్ వర్సిటీ లాంటి ప్రముఖ సంస్థతో ఆర్‌ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఆధునిక,సాంకేతిక రంగాలలో శిక్షణకు మరియు బహుళ జాతి సంస్థల్లో ఉపాధికి ఒక మార్గం ఏర్పరిచినట్లు అయింది.ఈ కార్యక్రమంలో క్రేన్స్ వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ అర్పిత మిత్ర,ఆర్‌ఎస్సార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి,కళాశాల ఏవో ఆర్.వి.రమణారెడ్డి,ఈసీఈ విభాగాధిపతి వి సునీల్ రెడ్డి,ప్లేస్మెంట్ ఆఫీసర్ ఏ మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఎమ్మార్ యువసేన ఆధ్వర్యంలో భోజనాలు పండ్లు స్వీట్లు పంపిణీ



**బిట్రగుంట,నవంబర్ 27,ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆనాధాశ్రమంలో బుధవారం విశ్వనాథరావు పేట పంచాయతీకి చెందిన కొండ శ్రీకాంత్ రెడ్డి గారి తల్లి గారైన సుశీలమ్మ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా అనాధలకు పండ్లు, ఆహారా పొట్లాలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా బిఎమ్మార్ యువసేన అధ్యక్షులు సమివుల్లా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు.ఇంకీ ఈ కార్యక్రమంలో మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** పీఎంఏఈవై-2.0కు అర్హత కలిగిన లబ్దిదారులు ఈ నెల 30వ తేది లోగా సంబంధిత వారి వారి గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డీఈ వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని చక్కిరాల దిబ్బ గిరిజన కాలనీలో పూర్తిగా మరమ్మతులకు గురైన 84 గృహాలను పరిశీలించారు. ఈ మరమ్మతులకు గురైన గృహాల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించుకునేందుకు పీఎంఏఈవై-2.0ను ఆన్‌లైన్‌లోగానీ, సంబంధిత గ్రామ సచివాలయాల్లో గానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మాధవయ్య , తదితరులు ఉన్నారు.

## జీఏపీ పొలం బడిపై రైతులకు అవగాహన




**సైదాపురం,నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రం పరిధిలో జీఏపీ పొలం బడిపై మండల వ్యవసాయాధికారిణి హైమావతి బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విత్తన శుద్ధి, బ్యాలెట్ టెస్టు నిర్వహించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ అధిక వర్షాలకు నీరు నారుమడులో నిలబడి ఉన్నట్లయితే వాటిని తొలగించి ఒక కేజీ యూరియాను, ఒక కేజీ పొటాష్‌ను వేసుకోవాలని తెలియజేశారు. ఆ తరువాత కార్బండిజమ్ ఒక కేజీని ఒక లీటరు నీటికి పిచికారి చేసినట్లయితే వరి పైరు బాగా పుంజుకుంటుందని తెలిపారు. అలాగే ఆకుముడత తెగులుకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్లూబెండిమైడ్ వేసుకోవాలని రైతులకు ఆమె సిఫార్సు చేశారు. రైతుల కొరకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రాజారావు, మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు



**సైదాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలో రాపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలను చదివించాలని, వివాహ వయస్సు వరకు ఆగి వివాహం చేయాలి, కిశోర బాలికలకు గుట్‌టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధిక, ఉపాధ్యాయురాలు సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జి ప్రోపైలింగ్ నూరు శాతం చేసిన వారికి బహుమతులు



**బుచ్చి నవంబర్ 27 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణ సమాఖ్య మీటింగ్ మెప్మా కార్యాలయం లో నిర్వహించే సమాఖ్యల పని విధానం ను సమీక్ష జరిపి,సమాఖ్య పొదుపు వసూలు చేసినట్లు ఐబి అంకయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎస్‌ఎల్‌ఎఫ్‌ల పని విధానం మెరుగు పడాలని,సంఘాల ప్రోపైలింగ్ తప్పులు లేకుండా సభ్యుల డేటా సేకరించి అప్డేట్ చేయించాలని తెలియజేశారు. ఇప్పటికి నూరు శాతం పూర్తి చేసిన ఆర్పీలు కామేశ్వరీ,పద్మను సత్కరించారు. ఈకార్యక్రమంలో సిఒ నర్మదా, డిఇ సుజన, అన్ని ఎస్ఎల్ ఎఫ్‌ల పాదాధికారులు పాల్గొన్నారు.

## కె.ఏ. పాల్ దాఖలు పిల్ను కొట్టివేస్తూ సుప్రీం కోర్టు తీర్పు

**నెల్లూరు అర్బన్, నవంబర్27, ప్రభాతవార్త :** భారత్‌లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డాక్టర్ కె.ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు పాల్పడినట్లు రుజువైతే అభ్యర్థులపై కనీసం 5 సంవత్సరాల పాటు అనర్హత వేటు వేయాలని ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయమని ఇతర అభ్యర్థనలతో పాటు కోరడం జరిగింది ఇది ఆర్టికల్ 14, 19, 21ల ఉల్లంఘనేనని డాక్టర్ పాల్ వాదించారు. ఈ వాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ ఎలాంటి అవినీతి లేదు. అవినీతి అని ఎవరు చెప్పారు అని అన్నారు. జస్టిస్ నాథ్ అపిల్‌ను కొట్టివేస్తూ ఇలా అన్నారు. ఇక్కడ ఏం జరుగుతోంది. ఎన్నికల్లో ఒకవేళ మీరు గెలిస్తే ఈవీఎంల ట్యాంపరింగ్ జరగలేదని ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసారు అని, చంద్రబాబు నాయుడు ఓడిపోయినప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని చెప్పారు. ఇప్పుడు ఈ సారి జగన్ మోహన్ రెడ్డి ఓడిపోయారని, ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయొచ్చని ఆయన అంటున్నారని అన్నారు.

## అవసరానికి మించి ఎరువులు వాడరాదు



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** రైతులు బాస్వరం పోషకంను అవసరానికి మించి వాడడం వలన వ్యవసాయం సాగు చేసే భూమి క్రమేపీ చౌడుబారి పోవడం జరుగుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం వేగూరు, ఇనమడుగు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సపందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు, రసాయనిక మందులు వాడుకోవాలని , అట్లు కాక తమ ఇష్టానుసారంగా వాడుకోవడం వలన పైరు భూమిలోని ఇతర పోషకాలను తీసుకోలేకపోతుందన్నారు. దీని వలన దిగుబడులు ఘననీయంగా తగ్గడం, ఖర్చు పెరగడం వలన రైతులు నష్టాల బారిన పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు ఎకరాకు 24 కిలోలు భాస్వరం మాత్రమే వాడుకోవాలన్నారు. ముఖ్యంగా రైతులు కొంతమంది పురుగుమందులు అవసరం లేకపోయినా ఐదు లేక ఆరు సార్లు పిచికారి చేస్తున్నారన్నారు. దీని వలన ఖర్చు ఎక్కువ కావడమే కాకుండా మిత్ర పురుగులు పూర్తిగా నశించిపోయే పరిస్థితి ఉందన్నారు. ఈ కారణంగా అగ్గి తెగులు సోకే అవకాశం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, పశు సంవర్థక శాఖ సహాయకులు కృష్ణకుమారి, మత్స్యశాఖ అధికారి కోటేశ్వరమ్మ, వ్యవసాయ శాఖ సహాయకులు సుభాషిణి, వంశీ, శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

## రాష్ట్రీయ బాల స్వాస్తియ కార్యక్రమాన్ని సందర్శించిన వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య



**పొదలకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త :** కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం మూడు లో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యరాష్ట్రీయ బాల స్వాస్తియ కార్యక్రమం స్క్రీనింగ్ జరుగుతుండగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్య కార్యక్రమం అనేది పిల్లల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడానికి పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే కార్యక్రమాలలో ఒకటి. ఈ కార్యక్రమంలో పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు లోపాలు మరియు అభివృద్ధి ఆలస్యం 32 సాధారణ ఆరోగ్య పరిస్థితులను ముందుగానే గుర్తించడం, ఉచిత చికిత్స మరియు నిర్వహణ తృతీయ స్థాయిలో శస్త్ర చికిత్సలు సహా స్క్రీనింగ్ ఉంటుందని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోలోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణులు డాక్టర్ కిరణ్ రిషిత, డాక్టర్ కావ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణలను త్వరితగతిన పూర్తిచేయాలి



**అనుమనముద్రంపేట,నవంబర్27 ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా హౌసింగ్ పిడి వేణుగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని అనుమసముద్రం, పెద్దబ్బీపురం గ్రామాల్లోని లే అవుట్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో లేఔట్‌లో వివిధ దశల్లో ఉన్న పక్కా గృహాలను లబ్ధిదారులు మార్చి 2025నాటికి పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసన్నకుమారి, హౌసింగ్ డిఇ గౌస్‌మొహిద్దీన్, హౌసింగ్ ఎఇ వివేక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఖాదర్‌వలి, డేటా ఆపరేటర్ ప్రభాకర్, సచివాలయ సిబ్బంది మసూద్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన డాక్టర్ నాయుడు



**కావలిరూరల్, నవంబర్27 ప్రభాతవార్త** కావలి శివాలయంవీధిలో నివాసముంటున్న పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వూరు వెంకటరమణ సతీమణి కొవ్వూరు శ్రీలక్ష్మి ఇటీవల స్వర్గస్తులైనందున బుధవారం ఆమె ఉత్తరక్రియల సందర్భంగా కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ యన్. ప్రభాకర్నాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా తెలుగురైతు ఉపాద్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, రాష్ట్ర టిడిపి మైనార్టిసెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.మస్తాన్, జనసేన జిల్లాకార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు గొట్టిపాటి మురళి మరియు ఇంటూరి శ్రీహరిలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం శ్రీలక్ష్మి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియచేశారు.

## వ్యాసరచన పోటీలలో ప్రధమస్థానంలో నిలిచిన నలంద విద్యార్ధినులు



**కావలి, నవంబర్27 ప్రభాతవార్త** కావలిపట్టణ గొల్లమూడివారి వీధిలో ఉన్న నలంద ఒలంప్యార్డ్ స్కూల్ విద్యార్థినులు వ్యాసరచనపోటీలలో ప్రదమస్థానంలో నిలిచారు. విద్యార్థినులను పాఠశాల ఛైర్మన్ ఎండి వశీం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడారు. 9వ తరగతి చదు వుతున్న బి.తేజస్విని, సిహెచ్.యుక్తశ్రీ విద్యార్థినులు శ్రీ సత్యసాయి సేవాసమితి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఇంగ్లీషు విభాగంలో బి.తేజస్విని మొదటి బహుమతి సాధించగా, తెలుగువిభాగంలో సిహెచ్. యుక్తశ్రీ మొదటి బహుమతి సాధించిందన్నారు. తమ విద్యార్థినులు ప్రధమస్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్ని రంగాలలో విద్యార్థినులు ముందంజలో ఉండాలని ఆయన కోరారు. ఒలంప్యాడ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## హోరాహోరీగా జరిగిన వియస్యు క్రీడాపోటీలు



**కావలిరూరల్, నవంబర్27 ప్రభాతవార్త** విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్నందు బుధవారం జరిగినటువంటి హోరాహోరీ క్రీడాపోటీలలో వాలీబాల్ విజేతగా కావలి జవహర్భారతి కళాశాలజట్టు, రన్నర్స్గా నెల్లూరు కృష్ణచైతన్య డిగ్రీకళాశాలజట్టు విజయం సాధించడం జరిగింది. బాల్బ్యాడ్మింటన్నందు విజేతగా కావలి జవహర్భారతి డిగ్రీకళాశాలజట్టు, నెల్లూరు విక్రమసింహపురి యూనివర్సిటి కళాశాల రన్నర్స్గా గెలుపొందడం జరిగింది. టగ్ఆఫ్వార్నందు విజేతగా నెల్లూరు విక్రమసింహపురి యూనివర్సిటిజట్టు, వెంకటగిరి విశ్వోదయ డిగ్రీకళాశాల రన్నర్స్గా గెలుపొందడం జరిగింది. యోగానందు కావలి విక్రమసింహపురి యూనివర్సిటి కళాశాల విన్నర్స్గా, నెల్లూరు విక్రమసింహపురి కళాశాల రన్నర్స్గా గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విజేతలకు విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.వీరారెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరి చేవూరు మణికంఠ, టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్రెడ్డి, ఫిజికల్ డైరక్టర్లు వెంకటేశ్వర్లు, రవి, ప్రవీణ్కుమార్, తిరుపాలు, శివ, అజయ్హమ్రాజ్లు పాల్గొన్నారు.

## వైభవంగా దామోదర దీప హారతులు





**బుచ్చి నవంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగరపాలకం పంచాయితీలోని వాసవీనగర్లో నెల్లూరు ఇస్కాన్ వారి ఆద్వర్యంలో వైభవంగా దామోదర దీప హారతి కార్యక్రమాన్నిన నిర్వహించారు. భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మకు,రుక్మిణి మాతకు కార్తీక మాసంలో దామోదర హారతి ఇస్తే సకల శుభాలు జరుగుతాయని ప్రభూ జీలు తెలిపారు. ఆవునెయ్యితో భక్తులు హారతులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా హారతులు,కీర్తనలు చేశారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని శ్రీకృష్ణ పరమాత్ముడ్ని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో గుబ్బా సురేష్ దంపతులు, ఇనుగూరు బాలయ్య, దర్శి బాలు దంపతులు తదితరులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్యసంఘం ఉపాద్యక్షుడిని పరామర్శించిన వైశ్యనేతలు



**కావలి, నవంబర్27 ప్రభాతవార్త** కావలిపట్టణ ఆర్యవైశ్యసంఘం ఉపాద్యక్షులు నటుకుల వెంకట సురేష్ నివాసానికి బుధవారం ఆర్యవైశ్యసంఘం నేతలు వెళ్లి పరామర్శించి అండగాఉంటాం భయపడొద్దు అంటూ భరోసా ఇచ్చారు. ఆర్యవైశ్యకార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు, ఏఎంసి మాజీ డైరెక్టర్ తిరివీధి ప్రసాద్ మాట్లా డారు. ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి అండగా ఉంటారని పలుమార్లు చెప్పడం జరిగిం దన్నారు. మీ కుటుంబానికి ఎమ్మెల్యే అండగా ఉంటారన్నారు. ఆత్మహత్యాయత్నం చేసుకోవాల్సిన పనిఏ మిటని వారు ప్రశ్నించారు. మనకు మన ఎమ్మెల్యే దగుమాటి ఉంటే వైశ్యులు భయపడాల్సిన పనిఏమిటని వారు బాధిత ఆర్యవైశ్య నేత సురేష్కు తెలిపారు. ఆర్యవైశ్యసంఘం కూడా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు వ్యాపారసంఘం అధ్యక్షుడు రాజా, కుదవసంఘం అధ్యక్షుడు కోటా రమేష్, టిడిపి నేతలు గాదంశెట్టి వేణుగోపాల్, మునగా మురళి, ఒరుగంటి రామకృష్ణ, ఒరుగంటి సురేష్, రాజా సుబ్బారావు, పాదర్తి నాగరాజు, శివ, బాల, తదితరులు పాల్గొన్నారు.

## మోటర్లచోరికేసులో నిందితుడు అరెస్ట్

**బిట్రగుంట, నవంబర్ 27, ప్రభాతవార్త:** బోగోలు మండలం ఎస్వీవి కండ్రిక గ్రామస్తుడైన జంగా సుబ్బారెడ్డి తన పొలానికి నీటి పారుదల నిమిత్తం ఎస్పీపిఎమ్ కెనాల్ కట్ట పైన ఏర్పాటు చేసుకొని వుండిన విద్యుత్తు మోటారుని ఈ నెల 19వ తేదీ రాత్రి ఏవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించుకు పోయారని రాబడిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బిట్రగుంట ఎస్సై భోజ్య తెలిపారు.ఈ కేసుకు సంబందించి దర్యాప్తులో భాగంగా బుధవారం ఉదయం 10:30 గంటలకు నాగులవరం గ్రామంలో పోలేరమ్మ గుడి పక్కన గల స్పీడ్ బ్రేకర్ వద్ద ముద్దాయి గోగుల సామ్యూల్ ఎస్/ఓ రాజు వయస్సు -24 సం।।లు,కులము -ఎస్టి ఎరుకుల,కప్పరాల్లతిప్ప గ్రామము,బోగోలు మండలము అను అతనిని అరెస్టు చేసి వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు పై కేసులో చోరి కాబడిన టెక్స్మో కంపెనీ కి చెందిన 5 హెచ్పి విద్యుత్ మెటారుతో పాటు జలదంకి పోలీస్ స్టేషన్ కి సంబందించి రెండు 5 హెచ్పి విద్యుత్ మోటార్లు మరియు దగదర్తి పోలీస్ స్టేషన్ కి సంబందించి -మూడు 5 హెచ్పి విద్యుత్ మోటార్లు మొత్తం ఆరు 5 హెచ్పి మోటార్లను స్వాదీన పరుచుకోవడమైనది,అంతట సదరు ముద్దాయిని అతనితో పాటు దొంగతనానికి పాల్పడిన మరకో బాలుడిని సంబందిత కోర్టులలో హాజరు పరచడమైనదని ఎస్సై భోజ్య పేర్కొన్నారు.

## కృష్ణపట్నం అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో మెకానికల్, మెరైన్ సిస్టమ్స్ శిక్షణ ప్రారంభం




**ముత్తుకూరు, నవంబర్ 27, ప్రభాతవార్త** స్థానిక యువతకు ప్రత్యేక సాంకేతిక నైపుణ్యాలతో సాధికారత కల్పించే లక్ష్యంతో కృష్ణపట్నంలోని అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (ఎఎస్డిసి) ప్రాంగణంలో బుధవారం ఇక్కడ ఒక సంవత్సరం మెకానికల్ ఇంజనీరింగ్, మెరైన్ సిస్టమ్స్ కోర్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, తొలి బ్యాచ్లో 20 మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. తద్వారా, ఈ ప్రాంతంలో నైపుణ్యం ఆధారిత విద్యలో కొత్త అధ్యాయం ప్రారంభం కానుందని సిబ్బంది తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ (ఎకెపిఎల్) సిఇఒ జగదీష్ పాటిల్ మాట్లాడుతూ మెరైన్, మెకానికల్ ఇంజనీరింగ్ రంగాలలో నైపుణ్యం అంతరాన్ని ఈ కోర్సు తగ్గించగలదని అన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు భారతదేశంలో, వెలుపల కూడా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కోర్సు ద్వారా అభ్యర్థులకు అత్యాధునిక శిక్షణ లభిస్తుందని వివరించిన సిఇఒ శ్రీ జగదీష్ పాటిల్, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, ప్రయోగాత్మక అనుభవంతో మిళితం చేసి, వేగంగా అభివృద్ధి చెందుతున్న మరైన్ మరియు ఇంజనీరింగ్ పరిశ్రమలలో కెరీర్ల కోసం వారిని సన్నద్ధం చేస్తుందన్నారు. యువత జీవితాలను మార్చడం, భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడడం ద్వారా అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ స్కిల్ డెవలప్మెంట్ దేశ నిర్మాణ లక్ష్యానికి తోడ్పడుతోందని ఆయన వివరించారు. సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెడ్ అండ్ అడ్మిన్ గణేష్ శర్మ, హెడ్ - కార్పొరేట్ వ్యవహారాలు కెఎం రామ్, హెడ్ టెక్నో కమర్షియల్ రమేష్ బాబు వేలు, ఏఎస్డిసి మేనేజర్ ఆపరేషన్స్ జి. కళ్యాణ్ కుమార్ ఇంకా అదానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోతరగతి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

## బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు



**నెల్లూరు అర్బన్, నవంబర్ 27, ప్రభాతవార్త** సమాజంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన బాల్యవివాహాల ముక్తి భారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఐసిడిసిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్లో కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల ముక్తిభారత్ ప్రచార ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్గా ఆయా జిల్లాల నుంచి అధికారులు, విద్యార్థినులు పాల్గొ న్నారు. తొలుత కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి అన్పూర్ణదేవి, సహాయమంత్రి సావిత్రిఠాకూర్ బాల్యవివాహాలను అరికట్టేందుకు, బాలికా విద్య ప్రోత్సా హానికి కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాల్యవివాహాల అనర్థాలపై రూపొందించిన షార్ట్ ఫిల్మ్లు ప్రతిఒక్కరిని ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి. నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లాస్థాయి అధికారులు, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో వర్చువల్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామస్థాయిలో బాల్యవివాహాలను అడ్డుకోవడం, ప్రజలకు అవగాహన కల్పించడం, బాల్యవివాహాల వలన కలిగే దుష్పరిణామాలు, బాల్యవివాహాల నిరోధక చట్టం అతిక్రమిస్తే అమలు చేయనున్న శిక్షలు మొదలైన అంశాలపై ముమ్మరంగా ప్రచారం చేయనున్నట్లు, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఉదయ భాస్కర్ రావు, బాలల సంరక్షణ అధికారి సురేష్, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పీడీ నాగరాజకుమారి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, సిజెడబ్ల్యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు, మహిళా పోలీసుస్టేషన్ సిఐ కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, విద్యార్థినులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం



**నెల్లూరు, నవంబర్ 27, ప్రభాతవార్త-వైద్యం** కుష్టు వ్యాధిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అడిషనల్ డీఎంహెచ్ఓ, జిల్లా కుష్టు, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి సూచించారు. బుధవారం నగరంలోని వైద్యశాఖ కార్యాలయంలో జిల్లాలోని కుష్టు వ్యాధి కేసులు, జబ్బుతో ఉన్న వారికి ప్రభుత్వ పరంగా అందుతున్న సాయం తదితర అంశాల గురించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలి మాట్లాడుతూ కుష్టు వ్యాధి కేసులను కొత్తగా గుర్తించేందుకు ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డీపీఎంఆర్ క్యాంపులను నిర్వహించాలన్నారు. ఈ క్యాంపులలో ఎవరికైనా శరీరంపై గుండ్రటి, నల్లటి, తేనె ఆకారంలో నొప్పి లేని పెద్ద మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా అనుమానించి పరీక్షలు చేయించాలన్నారు. కొత్త కేసులను గుర్తించిన వెంటనే వారి వివరాలను రికార్డులు చేయాలన్నారు. ప్రధానంగా జిల్లాలో పారిశ్రామిక వాడలు, మురికి వాడలతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అక్కడి వారికి పరీక్షలు చేయించాలన్నారు. వ్యాధిని ప్రారంభలతో గుర్తించడం ద్వారా తగిన వైద్యం చేసి ఆ వ్యక్తిని అంగవైకల్యం కాకుండా కాపాడుకోవచ్చన్నారు. దేవవలలు ప్రతి నెల వివరాలను సకాలంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీటియో థెరపిస్టులు నరసింహులు, మల్లమ్మ, ప్రసాద్, డీఎస్ఐటీ కేంద్రానికి చెందిన పీటర్పాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం టైలర్స్ కాలనీ, ఆర్డీఓ ఆఫీసు వీధి, చాకలివీధి అర్బన్ హెల్త్ సెంటర్స్ను జిల్లా లెప్రసి, కుష్టు నివారణ అధికారి డాక్టర్ బాదర్వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఆసుపత్రిలోని టీవీ కారులను చెక్ చేశారు.

## యనమదల సర్పంచ్ కి చెక్ పవర్ నిపుదల

**చేజర్ల నవంబర్ 27 ప్రభాతవార్త :** చేజర్ల మండలం యనమదల గ్రామంలో ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ నోటి సుందరయ్య పై పలు అవినీతి ఆరోపణలు నిర్ధారణ అయిన నేపథ్యంలో ఆయన చెక్ పవర్ రద్దు చేస్తూ జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో గ్రామస్తుల నుండి అందిన ఫిర్యాదు మేరకు ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ జరిపి సమర్పించిన నివేదిక మేరకు జిల్లా పంచాయతీ అధికారి సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ సర్పంచ్ చెక్ పవర్ స్థానంలో చేజర్ల ఎంపీడీవో అధికారికి చెక్ పవర్ బదలాయిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు ఇవ్వడం గమనార్హం.. వివరాలు ఇలా ఉన్నాయి ప్రభుత్వ పథకాన్ని దుర్వినియోగం చేస్తూ సాక్షాత్తు ఓ గ్రామ సర్పంచ్ ఆరేళ్లుగా వాటర్ ప్లాంట్ ను తన సొంతది అన్నట్లు ఇష్ట రాజ్యంగా వినియోగించి ప్రజల నుంచి వసూలు అయిన లక్షలాది రూపాయలు సొమ్మును స్వాహా చేశారంటూ ఆ గ్రామ సర్పంచ్ పై పలువురు గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.. చేజర్ల మండలం యనమదల గ్రామపంచాయతీ పరిధిలో 2016 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయాంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆర్వో ప్లాంట్కు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ నిధులతో రక్షిత త్రాగు నీటి పథకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సదరు వాటర్ ప్లాంట్కు గ్రామ సర్పంచ్ పేరు న తేదీ 0808 2016 సంవత్సరమున విద్యుత్ మీటర్ సర్వీస్ నెంబర్..3411549000336 ద్వారా విద్యుత్ వినియోగించడం జరిగింది. అప్పటినుండి 2022 సంవత్సరం వరకు ప్రతిరోజు వందలాది వాటర్ క్యాన్లు విక్రయించగా వచ్చిన నగదును మా గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు నోటి సుందరయ్య ట్రెజరీలో ఏ రోజు కూడా ఒక్క రూపాయి కూడా జమ చేయకుండా దిగమింగడం జరిగింది. కాగా సుమారు ఆరు సంవత్సరాల గాను లక్షలాది రూపాయలు సొమ్మును స్వాహా చేసినట్లు గ్రామస్తులు విచారణలో తెలిపారు. 2021 నుండి డిసెంబర్ 2021 వరకు 53935 రూపాయలు సర్పంచ్ వసూలు చేసి పంచాయతీకి దమ చేయకుండా నిధులు దుర్విని చేశారు. అలాగే జనవరి 2022 నుండి జూలై 2024 వరకు వసూలైన 226990 రూపాయలు లెక్కలు లేకుండా దుర్వినియోగం చేయడం జరిగింది. కాగ ఈ విషయంపై చేజర్ల ఎంపీడీవో విజయ లలితను వివరణ కోరగా చెక్ రద్దు చేసినట్లు వాస్తవమేనని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారినికే జనవాణి నిర్వహణ



**నెల్లూరు,నవంబరు27 ప్రభాతవార్త-విద్య** ప్రజా సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించేందుకు తమ పార్టీ ఆధ్వర్యంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుందని జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్దానిక గోమతి నగర్లోని జనసేన కార్యాలయంలో జనవాణిని నిర్వహించారు. ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో ఛైర్మన వేములపాటి అజయ్కుమార్ సూచనల మేరకు క్రమం తప్పకుండా జనవాణి నిర్వహించటం జరుగుతుందన్నారు. తమ పార్టీ అధినేత పవన్కళ్యాణ్కు దేశవ్యాప్తంగా గుర్తింపు వస్తుందని , ప్రజలు ఆయనను చత్రపతి శివాజీ తో పోలుతున్నారన్నారు. ఆయన ప్రజా దరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని , మమారాష్ట్ర ఎన్నికలో బిజేపి గెలుపుకోసం తమ అధినేత ఎనలేకి కృషిచేశారన్నారు. అలాగే జనవాణిలో వచ్చిన విజ్ఞప్తులను అధికారుల దృష్టికి తీసుకువెల్లి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుందరరామిరెడ్డి, డిఇఇ వెంకటేశ్వరరావు, జనసేన కార్యాలయ ఇన్చార్జ్ జమీర్, కృష్ణారెడ్డి, రవికుమార్, శ్రీకాంత్, శ్రీనివాసులు , పవన్యాదవ్, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి

### -ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్ 27,ప్రభాతవార్త:** నెల్లూరు నగర వ్యాప్తంగా వాడుకలలో లేని ఖాళీ స్థలాలను గుర్తించి వాటి యజమానులకు నోటీసులు జారీచేయాలని నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైత న్య సంబంధిత అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక హరనాధపురంలోని 4 వీధులలో డాక్టర్ బుధవారం పర్యటించారు.నిర్వహణలో లేని స్థలాలలో వర్షపునీరు చేరిపోయి దోమలు విపరీతంగా పెరిగేందుకు ఆస్కారం ఉందని ఆరోగ్య అధికారి తెలిపారు.దోమల నియం త్రణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని,పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు.డ్రైను కాల వల పూడిగతీతకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించి పారుదల సజావుగా జరిగేలా పనులు చేపట్టాలని ఆదేశించారు.కొన్ని డ్రైను కాలువలకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని ఇంజనీరింగ్ విభాగం వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అశోక్,నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు,సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓవెల్-18సిబిఎస్సీ పాఠశాలలో ఎన్సిసి ఎంపికలు



**నెల్లూరు,నవంబరు27 ప్రభాతవార్త-విద్య** స్దానిక ఓవెల్-18 సిబిఎస్సీ పాఠశాలలో ఎన్సిసి ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని 8,9 విద్యార్దులు పాల్గొనగా సుమారు 25మంది ఎంకైయ్యారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ మాట్లాడుతు ఎన్సిసి ప్రాముఖ్యతను విద్యార్దులకు వివరించారు. అలాగే దేశంలో, సాయుధ రక్షణ రంగంలో విద్యార్దుల ప్రాత గురించి పేర్కొన్నారు. ఎన్సిసికి ఎంపికైన విద్యార్దులను విద్యాసంస్దల డైరెక్టర్ ఆర్.వేణు, సిఈఓ ప్రమీల, జిఎం మహదేవ్, ఈడి బాలు, డిజిఎం శ్రీనివాసులు లు శుభాకాంక్షలు తెలిపారన్నారు. భవిష్యత్లో వీరు ఉత్తమ పౌరులుగా ఎదగాలని వారు కోరటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జనార్ధన్, ఎజిఎం సునీల్, ఇన్చార్జ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** కోవూ రులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాల నిర్వహణ , చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సీడీపీవో లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో బాల్య వివాహాలపై తల్లి దండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాల న్నా రు. ముఖ్యంగా బాల్య వివాహాలు చేయ డం, వాటిని ప్రోత్సహించడం చట్టపరంగా నేరమని, అటువంటి వారికి శిక్షలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా బాల్య వివాహాలు చేయడం వలన ఆరోగ్య పరంగా వారికి ఏ విధమైన ఇబ్బందులు ఉంటాయో వాటిని తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేసి బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ను తయారు చేసుకు నేలా సూపర్వైజర్లు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాధిక, ఉమా, ప్రమీల, శకుంతల, నిర్మల, సుమిత్ర, పద్మావతి, రమణి, నాగభూషణమ్మ,తదితరులు ఉన్నారు.

## అపార్ను సకాలంలో పూర్తి చేయాలి



**కోవూరు, నవంబం27 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్లో ఉన్న ఉర్దూ పాఠశాలను బుధవారం ఉర్దూ ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి విద్యార్థి యొక్క సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం మరింత పెంచాలని ప్రధానోపాధ్యాయినికి సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న అపార్ను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకాన్ని రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చసుకున్న ఈ ప్యాక్

**నెల్లూరు,నవంబరు27 ప్రభాతవార్త-విద్య** దేశంలోనే తొలిసారిగా కేవలం 150 గంటల్లో 151000 చదరపు అడుగుల్లో ఫ్యాక్టరీని నిర్మించటం ద్వారా తమ సంస్ద తీసుకున్న చాలెంజ్ను నిలబెట్టుకోవటంతోపాటూ గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సొంతం చేసుకోవటం మిక్కిల సంతోషంగా ఉందని ఈ ప్యాక్ ప్రిఫ్యాబ్ ఎండి సంజయ్ సింఘానియా పేర్కొన్నారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు శ్రీ సిటీలోని మాంబట్టులో అత్యంత క్లిష్టమైన ఈ పనిని తాము సుసాధ్యం చేయటం జరిగిందన్నారు. ఈ పురోగతిని తమ సంస్ద మూడు దశల్లో పూర్తి చేయటం జరిగిందన్నారు. ప్రధమిక దశ 48 గంటల్లో, ఆ ఆదర్వత 90వ గంటలకు రూఫింగ్, ఆతరువాత 120వ గంటకు క్లాడింగ్ చేయటం పూర్తిచేసి నిర్ణీత గుడులో సవాళ్లను అధిగమించామన్నారు. ఈ ప్యాక్ ఎడి నిఖిల్ బోత్రా మాట్లాడుతు పిఈబీ సాంకేతికతో తాము ఈ ఘనతలను అందుకోగలిగామన్నారు. పర్యావరనానకి పూర్తిహితంగా ఈ నూతన టెక్నాలజీని వాడి అత్యంత వేగంగా కంపెనీలను ఏర్పాటుచేసుకోవచ్చన్నారు. ఇంతటి వేగంగా పనులు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని ఇందుకు సహకరించిన వారికి ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.